ప్రజాశక్తి

గురువారం 13 ఫిబ్రవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

ప్రచారం ముమ్మరం

- 33 నియోజకవర్గాల్లో అభ్యర్థుల పర్యటనలు
- ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతుతో కెఎస్ లక్ష్మణరావు ముందంజ
- కూటమి నేతల సహకారంతో రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 27న జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం ముమ్మరమైంది. పోలింగ్ తేదీకి 36 గంటల ముందే అంటే 25వ తేదీతో ప్రచారం ముగియనుంది. దీనికి 12 రోజులే గడువు ఉండటంతో పట్టభద్రులను కలుసుకునేందుకు ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు రెండు జిల్లాల పరిధిలోని 33 నియోజకవర్గాల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ రెండు జిల్లాల పరిధిలో నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. తాజాగా నామినేషన్లు దాఖలు చేసిన తరువాత నేరుగా నియోజకవర్గాల వారీగా ప్రచారం ప్రారంభించారు.

రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో 33 నియోజకవర్గాల్లో మూడున్నర లక్షల వరకు ఉన్న ఓటర్లను కలుసుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. లక్ష్మణరావు ఇప్పటికే తొలి విడత ప్రచారం ముగించారు. తనకు మద్దతిస్తున్న వివిధ సంఘాల శ్రేణులూ ఓటర్లను కలిసి లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతున్నాయి. లక్ష్మణరావుకు వివిధ ప్రజా సంఘాల మద్దతుండగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు,

2లో



నగర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

గుంటూరులో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ప్రజాసంఘాల నాయకులతో కలిసి నగరంలో ఆయన బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్, ఎన్‌టిఆర్ స్టేడియంలో వాకర్స్‌ను కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఇప్పటివరకు నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామని, రానున్న రోజుల్లోనూ ఇదే కృషిని కొనసాగిస్తామని చెప్పారు. రైతులు, విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని రకాల ప్రజల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ వారి గొంతుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు, జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు, సహాధ్యక్షులు నాగమణి, మధ్యతరగతి ఉద్యోగుల ఫోరం నాయకులు వి.వి.కె.సురేష్, ఎల్.ఎస్.భారవి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎం.సూర్యారావు సిఐటియు జిల్లా నాయకులు కె.నళినీకాంత్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, జెవివి నాయకులు వెంకట్రావు, ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి పాల్గొన్నారు.



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం మెరుగు

కిమ్స్ శిఖర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజ నిర్మాణమే నినాదంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సిఎం చంద్రబాబు చెప్పారు. గత పాలకుల నిర్వాకంతో వైద్యరంగం కుదేలవగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే దిశగా కసరత్తు చేస్తున్నామని అన్నారు. గుంటూరులో కిమ్స్ శిఖర్ ఆస్పత్రిని బుధవారం ప్రారంభించిన చంద్రబాబు మాట్లాడుతూ మంగళగిరి ఎయిమ్స్‌కు చుక్క నీరివ్వలేని వారు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. స్వర్ణాంధ్ర విజన్-2047తో 15 శాతం వృద్ధి

2లో


79 మంది రైతులకు 171 ప్లాట్లు

ధ్రువపత్రాలను అందించిన సిఆర్‌డిఎ కమిషనర్ - నేడు 167 మందికి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని మంగళగిరి, తుళ్లూరుకు చెందిన 79 మంది రైతులకు 191 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించి ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు బుధవారం విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో ఈ-లాటరీ విధానం ద్వారా ప్లాట్లను కేటాయించారు. కృష్ణాయపాలెం, నవులూరు 1, 2, నిడమర్రు 1, 2, వెలగపూడి, మందడం 1, 2కు చెందిన రైతులకు ఉదయం 10 గంటల నుంచి ఈ-లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించగా, కురగల్లు 1, 2, తుళ్లూరు 1, 2 నెక్కల్లు, అనంతవరం రైతులకు మధ్యాహ్నం కేటాయించారు. ధ్రువపత్రాలను అందించిన సిఆర్‌డిఎ కమిషనర్

2లో



రైతులకు ప్లాట్ల కేటాయింపు పత్రాలను అందజేస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు



మాచర్ల మండలంలో భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కొరియన్ బృందం, అధికారులు

లెదర్‌పార్క్ ఏర్పాటుకు కొరియ బృందం పరిశీలన

వినుకొండ, మాచర్ల, నకరికల్లు మండలాల్లో స్థలాల సందర్శన

ప్రజాశక్తి - వినుకొండ, మాచర్ల

ఎపిఐఐసి ఆధ్వర్యంలో లెదర్ పార్కు ఏర్పాటు కోసం పల్నాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లో భూములను కొరియా దేశానికి చెందిన బృందం బుధవారం పరిశీలించింది. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద సర్వే నంబర్ 1లో 98.20 ఎకరాలను, మాచర్ల మండలం రాయవరంలోని సర్వే నంబర్ 795/3లోని 151 ఎకరాల, కొత్తపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 67/5లోని 450 ఎకరాలను కేటాయించగా ఆయా భూములను, నకరికల్లు మండలం నరసింగాపాడులోని బఫెలో బ్రీడింగ్ సెంటర్ (బిబిసి) వద్ద గతంలో ఫుడ్ ప్రాసెసింగ్

2లో

మంగళగిరిలో ఆస్పత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి.కృష్ణబాబు బుధవారం ఉత్తర్వులిచ్చారు. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 28 విడుదల చేశారు. చినకాకానిలోని సర్వే నంబర్ 172/14లో 10.00 ఎకరాలను గతంలో ప్రభుత్వం యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆసుపత్రికి, యార్లగడ్డ వెంకన్న చౌదరి ట్రస్ట్, బిఓ మెడికల్ ఫౌండేషన్‌కు చేసిన కేటాయింపును రద్దు చేస్తూ డాక్టర్ ఎన్టీఆర్ యుహెచ్ఎస్‌కు అప్పగించారు. చినకాకానిలోని వైవిసి ఆంకాలజీ విభాగంలో 4 ఎకరాలు కాకుండా 7.35 ఎకరాలను ఏరియా హాస్పిటల్ నిర్మాణం కోసం, ప్రస్తుతం ఉన్న భవనం, రిజిస్ట్రేషన్ భవనాన్ని కూల్చివేయడానికి ప్రతిపాదనను అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్తగా అప్‌గ్రేడ్ చేయబడిన ఏరియా హాస్పిటల్, మంగళగిరిలో వసతి కల్పించే వరకు ప్రస్తుత వైవిసి ఆంకాలజీ విభాగానికి తగిన వసతి కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

షబ్ ఈ బరాత్ పండుగకు ముస్లిమ్ శ్మశాన వాటికల్లో సౌకర్యాలు

ప్రజాశక్తి-గుంటూరు

షబ్ ఈ బరాత్ పండుగ సందర్భంగా ముస్లిం స్మశాన వాటికల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్, ప్రజరోగ్యాధికారులను ఆదేశించారు. బుధవారం సంగడిగుంటలోని ముస్లిం స్మశానవాటికను పరిశీలించిన కమిషనర్ తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. గురువారం షబ్ఈ బరాత్ పండుగ సందర్భంగా నగరంలోని ముస్లిం స్మశాన వాటికల్లో తాగునీరు, పారిశుధ్యం, షామియాన, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆయా ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పర్యటనలో డిప్యూటి కమిషనర్ టి.వెంకటకష్ణయ్య, ఎస్ఈ నాగమల్లెశ్వరావు, సిఎంహెచ్ఒ డాక్టర్ అమృతం, ఈఈ సుందరరామిరెడ్డి, ఎడిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్


ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో పారిశుధ్య పనుల్లో మార్పు రావాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల వారీగా పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు భాధ్యత వహించాలన్నారు. ప్రజల నుండి పారిశుధ్య పనులపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదయం మస్టర్ ఆనంతరం మెయిన్ రోడ్లు శుభ్రం, ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ చేపట్టాలన్నారు. అలాగే నగరంలో డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఉండాల్సిన సంఖ్య కన్నా తక్కువగా ఉన్నాయని, ఈనెల 15వ తేదీలోగా వార్డు సచివాలయాల వారీగా ట్రేడ్ లైసెన్స్‌లపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో సిఎంఒహెచ్ఓ డాక్టర్ పిజె అమతం, ఎంహెచ్ఓ రవిబాబు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్ పాల్గొన్నారు.

సిసి కెమెరాలతో పటిష్టమైన నిఘా

ప్రజాశక్తి - తాడేపల్లి



తాడేపల్లి మండల ప్రజల భద్రతకు ప్రాధాన్య మిస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తాడేపల్లి పట్టణ సిఐ కళ్యాణ్ రాజు చెప్పారు. రాజధానిలో కీలక ప్రాంతమైన తాడేపల్లిలోని పరిసర ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటు ద్వారా నిఘాను మరింత పటిష్టమని అన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాలలో ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ఇప్పటికే ప్రజలలో పోలీసుల పట్ల గౌరవభావాలు పెంపొందించిన సీఐ కళ్యాణ్ రాజు ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రచారం ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగులూ మద్దతిస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు రైతులు, కౌలు రైతులు, చేనేత కార్మికులు, స్కీం వర్కర్లు ఇలా అనేక రంగాలకు చెందిన వారి సమస్యలను లక్ష్మణరావు 14 ఏళ్ళుగా శాసన మండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. దీంతో ఆయా తరగతులకు చెందిన పట్టభద్రులు, సంఘాల నాయకులు పార్టీలకతీతంగా లక్ష్మణరావుకు మద్దతిస్తున్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఆయన సుదీర్ఘకాలం పోరాడారు. సిపిఎస్ రద్దు కోసం దాదాపు పదేళ్లుగా అలుపెరగని పోరాటం చేయడం వల్ల ఉద్యోగ వర్గాల్లో ఆయనకు సానుకూలత ఉంది.

కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తరుపున ప్రచారం చేస్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులంతా ఈ ఎన్నికలను కేవలం రాజకీయ కోణంలో చూస్తున్నారు. సాధారణ ఎన్నికల ప్రచారం మాదిరిగా నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం అనేక తప్పులు చేసిందని, చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని, ఇందువల్ల పట్టభద్రులు మద్దతివ్వాలని కోరుతున్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో పాటు వివిధ తరగతులకు చెందిన పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటి వరకు దృష్టి సారించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రధానంగా డిఎస్‌సి నోటికేషన్ ఇప్పటివరకు జారీ కాకపోవడం కూడా ఆయా తరగతుల్లో అసంతృప్తికి దారితీసింది. జూన్ 12న సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తొలి సంతకం మెగా డిఎస్‌పిపై చేసినా ఇంత వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని వారు ఆందోళనగా ఉన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాలేదు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడంలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ ద్వారా సకాలంలో వేతనాలు వస్తుంటే అప్కాస్ రద్దు చేస్తారన్న ప్రచారం టిడిపి అభ్యర్థి ఆలపాటికి ప్రతికూల అంశంగా మారుతోంది. 2020కి ముందు ఉన్న పద్ధతిలో మళ్లీ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా జీతాలిచ్చే పద్ధతి తెస్తారా? అనే అనుమానం ఉద్యోగ వర్గాల్లో నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పిఆర్‌సి, ఐఆర్ ప్రకటనకు సంబంధించిన అంశాలపై ఇంత వరకు కదలిక లేదని వారిలో నెలకొన్న అసంతృప్తి ఫలితాలపై ప్రభావం చూపుతుందని తెలుస్తోంది.

జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం మెరుగు

(మొదటి పేజీ తరువాయి)

రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. 'ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన పెరగాలన్నారు. జీవనశైలి మార్చుకోగలిగితే డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రతిరోజూ వ్యాయామం, సేంద్రీయ పంటలతో చేసిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. త్వరలో రోగులకు డిజిటల్ హెల్త్ కార్డులిచ్చి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో 90 శాతం వ్యాధులు ఎలాంటివి వస్తున్నాయి, వాటిని నివారణకు ఏం చేయాలనే దానిపై దృష్టి పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, పి.సత్యకుమార్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, గళ్లా మాధవి, నశీర్ అహ్మద్, మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, డిప్యూటీ మేయర్ సజీల, టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, కిమ్స్ ఆస్పత్రి చైర్మన్ బొల్లినేని భాస్కరరావు, సిఈవో బి.అభినయ్, డాక్టర్ బి.అద్వక్, డి.అనిత, డాక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

79 మంది రైతులకు 171 ప్లాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కె.కన్నబాబు మాట్లాడుతూ ప్లాట్లు పొందిన రైతులు వీలైనంత వేగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎల్పిఎస్ భూముల్లో అభివృద్ధి పనులు మొదలవుతున్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం కాకుండా కొత్తగా 9 రిజిస్ట్రేషన్ కేంద్రాలను ప్రారంభించిన విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ కృష్ణసాయి ప్రవీణ్ చంద్, ల్యాండ్స్ జాయింట్ డైరెక్టర్ డేవిడ్‌రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి.భీమారావు, శేషిరెడ్డి, రవీందర్, పి.పద్మావతి, కె.స్వర్ణమేరీ పాల్గొన్నారు.

నేడు 167 మందికి : గురువారం 11 గ్రామాల్లోని 167 మంది రైతులకు 364 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయిస్తామని అధికారులు తెలిపారు. దొండపాడు, పిచ్చుకలపాలెం, ఐనవోలు, లింగాయపాలెం, శాఖమూరు, వెంకటపాలెం రైతులకు ఉదయం 10 గంటలకు ఈ-లాటరీ మొదలవుతుందని, ఉద్దండరాయునిపాలెం, మల్కాపురం, రాయపూడి 1, 2, కొండమరాజుపాలెం, అబ్బరాజుపాలెం గ్రామాల రైతులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఈ-లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయిస్తామని, సంబంధిత రైతులంతా హాజరవ్వాలని కోరారు.

లెదర్‌పార్క్ ఏర్పాటుకు కొరియ బృందం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్‌కు కోసం కేటాయించిన ఖాళీ స్థలాలను బృంద సభ్యులు పరిశీలించారు. సదరు భూముల నుండి ప్రధాన రహదారికి ఉన్న దూరం, మండల కేంద్రాలు, పట్టణాలకు ఉన్న దూరం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, నేషనల్ హైవే కనెక్టివిటి తదితర వివరాలను బృందానికి స్థానిక అధికారులు మ్యాప్‌ల ద్వారా వివరించారు. రేబాక్, పూమా, నైక్ తదితర ప్రముఖ పరిశ్రమల ఏర్పాటు కోసం ఈ పరిశీలన చేపట్టారు. బృందంలో కె.వై లి, బాబు షారుక్, లోకేషన్, వాసు ఉన్నారు. వీరికి పలు అంశాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్‌డిఒలు మధులత, మురళి, రమాకాంత్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ సుధాకర్, జిల్లా సర్వేయర్ శేషగిరిరావు, వినుకొండ, మాచర్ల, నకరికల్లు తహశీల్దార్లు సురేష్ నాయక్, బి.కిరణ్‌కుమార్, పల్లారావు పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహిత జిల్లాను చేద్దాం

పల్నాడు జిల్లా శిశు సంక్షేమాధికారి ఉమాదేవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని జిల్లా శిశు సంక్షేమ శాఖాధికారి ఉమాదేవి చెప్పారు. బాల్య వివాహాలు నిర్మూలించి, ఆడ పిల్లలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. నరసరావుపేట మండలం రావిపాడులోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావం ఎక్కువగా ఉందని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాల వివాహాలుఏ ఎక్కువగా ఉన్నాయని, తల్లిదండ్రుల్లో అవగాహన పెంచడం ద్వారా వీటిని అరికట్టాలని చెప్పారు. బాల్య వివాహాలతో జీవన విధానంపై స్పష్టత లేక అనేక ఇబ్బందులకు గురవుతారని, ఆరోగ్య సమస్యలూ వస్తాయని వివరించారు. చిన్నారులు మరో చిన్నారికి జన్మనివ్వడం ద్వారా తల్లీబిడ్డలు జీవితాంతం అనారోగ్యంతో బాధపడతారన్నారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా పల్నాడు నిలిపేందుకు ఐసిడిఎస్ అనుబంధ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. ఆడపిల్లలకు 18 ఏళ్ల తర్వాత వివాహం జరిగితే పుట్టిన బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలను ఎలా చూసుకోవాలనే తల్లికి అవగాహన వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ జోష్న, పిఒఐసి కృష్ణారెడ్డి, ఎల్‌సిపిఒ ప్రశాంతి, ఎస్‌డబ్ల్యూ శైలజ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

కెఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి : కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణంలో మూడు రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తు న్నారు. లక్ష్మణరావు పేరు చెప్పగానే పట్టభద్రుల నుండి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో తాము లక్ష్మణరావుకే ఓటు వేశామనీ, ఈసారి కూడా ఆయనకే వేస్తా మని చెబుతున్నారు. తాడేపల్లిలో బ్యాంకులు, మున్సిపల్ కార్యాలయం, సచివాలయం ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్య ర్థించారు. ఆర్ఎంఎస్ కాలనీ, శివ దుర్గాపురం, నులకపేట, రాయల్ పబ్లిక్ స్కూల్ ప్రాంతం, అంబేద్కర్ కాలనీ, డ్రైవర్ కాలనీ, పోలీస్ స్టేషన్ వెనుకబజార్, వెంకయ్యకొట్టు సెంటర్, మున్సిపల్ జోనల్ కార్యాలయ ప్రాంతంల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓటు అడిగిన ప్రతి వ్యక్తి సానుకూలముగా స్పందించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, గాది సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, కోట బాబురావు, డి విజయభాస్కర్ రెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి, వేముల వెంకన్న, రమణ, ఎన్ తులసమ్మ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడేపల్లి క్రిస్టియన్‌పేటలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్.లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఓట్ల అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాశం రామారావు, బోర్గా వెంకటేశ్వర్లు, వై బర్నబాస్, మేరీ, ఐ ఇసాక్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్‌లో పాల్గొన్న పార్టీ శాఖ కార్యదర్శి వల్లబాపురం వెంకటేశ్వరరావు, ఉండ వల్లి పార్థసారథి, నాయకులు. పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్ : కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, ఎంటిఎంసీ పరిధి . లోని మెల్లెంపూడి, గుండి మెడ, ప్రాతూరు గ్రామాలలో మంగళవారం రాత్రి, బుధవారం ప్రజా సంఘాల నాయకులు లక్ష్మణరావు గెలుపుకై కరపత్రాలు పంపిణీ చేస్తూ, మొదటి ప్రాధాన్యత ఓటు లక్ష్మణరావుకు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరా రు. రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజల గొంతుకై లక్ష్మణరావు సమస్యలను పరిష్కరించాలని పోరాడేది కేఎస్ లక్ష్మణరావేనని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి , కౌలు రైతుసంఘం తాడేపల్లి మండల కార్య దర్శి పి.కృష్ణ, కెవిపిఎస్ నాయకులు, ఎన్. జయరాజు, సిఐ టియు నాయకులు కె.సాంబ శివరావు, డి రాజేంద్రబాబు, జంగా రత్తయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు విజ యాన్ని కాంక్షిస్తూ బుధవారం మంగళగిరిలోని టిప్పర్ల బజా రు, భార్గవపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఓటర్లను కలిసి ఓట్లను అభ్య ర్థించారు. శాసనమండలిలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కొరకు పోరాడే లక్ష్మణరావు గెలిపించాలని కోరారు. సిఐటి యు నాయకులు వై.కమలాకర్, టి శ్రీరాములు, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఎస్.కోటేశ్వరావు, . సిఐటియు పట్టణ కార్య దర్శి ఎం బాలాజీ, చేనేత కార్మిక సంఘం నాయకులు జె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావుకి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి తిరిగి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరుతూ ఎర్రబాలెం లో బుధవారం ఇంటింటికి తిరుగుతూ పట్టబద్ర ఓటర్లను వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు రామరాజు ఓటర్ల తో మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా, నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించే లక్ష్మణరావు ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు అత్తలూరి వీరవెంకయ్య, ఆంతోని, సీఐటీయూ నాయకులు ఎం రవి, మహిళా సంఘం నాయకురాలు రాధిక పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల గ్రామంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో ఓటర్లను కలుస్తూ ప్రచారం చేయటం జరిగింది గుంటూరు, కృష్ణ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ నుండి పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గారిని ప్రథమ ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, ఎన్ యోగేశ్వరరావు జి.శ్రీనివాసరావు సిహెచ్ శ్రీనివాసరావు బి.అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరగాని, నాగులపాడు సచివాలయాలు, పాఠశాలలలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగులు, ప్రజల సమస్యల మీద నిరంతరం మండలిలోనూ, ప్రజా వేదికలపై తన గళాన్ని వినిపించే లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గారపాటి రమేష్, కొత్త వెంకట శివరావు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిలకు బదిలీలు

ప్రజాశక్తి- గుంటూరు లీగల్
ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురు న్యాయమూర్తులు పదోన్నతి పొందారు. గుంటూరులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న మహమ్మద్ ఇష్రత్ ఫాతిమాను ఇక్కడే ఖాళీగా ఉన్న రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) నియమించారు. విజయవాడలోని ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పనిచేస్తున్న సయ్యద్ జియావుద్దీన్‌ను గుంటూరులోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమించారు. మంగళగిరిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న సిహెచ్‌వి రామకష్ణను పదోన్నతిపై ఒంగోలు ఎడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. కడప జిల్లా కమలాపురంలో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న నక్కా లావణ్యను నరసరావుపేటలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జిగా నియమించారు. అక్కడ పని చేస్తున్న కె.మధుస్వామిని నర్సరావుపేటలోనే ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న వి.విజయ్‌కుమార్ రెడ్డిని పదోన్నతిపై సత్తెనపల్లిలో సీనియర్ సివిల్ జడ్జిగా నియమించారు. ప్రస్తుతం మంగళగిరిలోని జ్యుడీషియల్ అకాడమీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి వి.సత్యలక్ష్మీప్రసన్నను నందిగామలో సీనియర్ సివిల్ జడ్జిగా నియమించారు. బదిలీ అయిన న్యాయమూర్తులు అంతా ఈనెల 24లోగా కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది.

'అవన్నీ నిరాధార ఆరోపణలే..'

ప్రజాశక్తి-తెనాలి
భూ సమస్య పరిష్కారంలో తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను తహసీల్దార్ కేవీ గోపాలకష్ణ తీవ్రంగా ఖండించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనుమర్లపూడి గ్రామానికి చెందిన బొద్దులూరి కిరణ్‌కు కొలకలూరు పరిధిలో 87 సెంట్ల భూమి ఉందని చెప్పారు. దానికి సంబంధించి గుడివాడ గ్రామానికి చెందిన గరికపాటి లింగారావుతో వివాదం ఉందన్నారు. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్య పరిష్కారం కాకపోవడంతో కిరణ్ జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు భూ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రెవెన్యూ కోర్టులో మూడు వాయిదాలలో ఇరుపార్టీల వాదనలను విన్నట్లు చెప్పారు. అనంతరం నిబంధనలకు లోబడి గత ఏడాది ఆగస్టు 30న విచారణ ఆధారంగా ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. సివిల్ కోర్టులో అదే భూమికి సంబంధించిన వివాదం ఉందని, దానిలో తహసీల్దారు బాధ్యులుగా లేరని, ఈ నేపథ్యంలో కోర్టు తీర్పుకు లోబడి ఉత్తర్వులు అమలయ్యేలా ఆదేశించినట్లు చెప్పారు. ఈ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు ఓ సోషల్ మీడియాలో కథనం ప్రచురితమైందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తాను తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటివరకు 18,388 అర్జీలు పరిష్కరించామని, అదే విధంగా 5800 మంది రైతులకు సంబంధించి సుదీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యను మంత్రి నాదెండ్ల మనోహర్, ఉన్నతాధికారుల సహకారంతో తాను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. అయితే ఎక్కడా ఎలాంటి అవినీతికీ తావు లేదన్నారు. ప్రజలు అపోహలను నమ్మొద్దని, రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో గుడివాడ సర్పంచ్ ఎడ్లపాటి రాకేష్, పలువురు రైతులు తనకు పూర్తి సహకారం అందించి అండగా నిలిచినట్లు చెప్పారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎస్ఎం ఖాసిం, తమ్మిసిరి, ఎస్.రామారావు, ఎం.రహంతుల్లా సంయుక్తంగా రచించిన ప్లాంట్ టెక్నిక్స్.. థియరీ అండ్ ప్రాక్టీస్ అనే పుస్తకాన్ని బుధవారం ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయితలను అభినందించారు. అనంతరం ఆచార్య ఖాసిం మాట్లాడుతూ రెండు భాగాలుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-తెనాలి
పట్టణానికి చెందిన ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బీసీ కాలనీలోని కళాకారుల భవనంలో రంగస్థల కళాకారుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది కళాకారులు నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సినీ మాటల రచయిత బుర్ర సాయి మాధవ్ మాట్లాడుతూ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం తరపున కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.

15న ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

ప్రజాశక్తి-తెనాలి
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాంలో భాగంగా ఈనెల 15న పట్టణంలో 'సోర్స్-రిసోర్స్' పేరిట ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి.శేషన్న చెప్పారు. ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసే విధంగా నగర దీపికలకు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన దిశా నిర్దేశం చేశారు.

కోటప్పకొండ తిరునాళ్లలో సామాన్యులకు ప్రాధాన్యం


సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులు, సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవి సూచించారు. తిరునాళ్లలో సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. కోటప్పకొండ మహా శివరాత్రి ఉత్సవాలపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కోటప్పకొండలో భౌతికంగా సమావేశం నిర్వహించకుండా.. సచివాలయంలో సమీక్ష నిర్వహించినట్లు మంత్రులు తెలిపారు. భక్తుల భద్రత, వసతులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదానం, వైద్య సదుపాయాలు, పండుగ ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్.. ఎమ్మెల్యేలకు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే సామాన్య భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. తిరునాళ్లకు 20 లక్షల మందికి వచ్చే అవకాశం ఉందని.. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య సహాయం వంటి అంశాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అదనపు పోలీసు బలగాలను మోహరించి, భద్రతా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విఐపిల రాకపోకల నేపథ్యంలో ప్రత్యేక యాత్రికులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.

'విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక విలువలు అవసరం'

ప్రజాశక్తి - విజయపురిసౌత్
విద్యార్థి దశ నుంచే ఆధ్యాత్మిక విలువలు అవసరమని రామకృష్ణ మిషన్ కార్యదర్శి (విజయవాడ) సితి కంటానందజీ మహారాజు అన్నారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విలువలపై అవగాహన తరగతులు నిర్వహించారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వామీజీ ప్రసంగిస్తూ విద్యార్థులు వివేకానంద కలలుగన్న నవ భారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి
స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. దాత ముక్కాల వీరయ్య ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో తెనాలి పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.సుభాష్ , రమాదేవి పాల్గొని సరుకులు, దుప్పట్లు , తువాళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే మందులతో పాటు దాతలు సమకూర్చే నిత్యావసర సరుకులు సద్వినియోగం చేసుకుని క్షయ వ్యాధి నుంచి విముక్తులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెనాలి టీబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పి రవికుమార్, ఎ.బాలచంద్రమౌళి, ఎస్ .ఉమాకాంత్, మలేరియా యూనిట్ సిబ్బంది, తెనాలి టీబి యూనిట్ సిబ్బంది , సోషల్ వర్కర్ ప్రవీణ్ పాల్ పాల్గొన్నారు

28వ తేదీలోగా ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణకు అవకాశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పట్టణ పురపాలక సంఘ పరిధిలో వ్యాపారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యాపార లైసెన్స్‌లను (ట్రేడ్ లైసెన్స్) ఈ నెల 28వ తేదీలోగా రెన్యువల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్దేశిత గడువు లోగా లైసెన్స్ రెన్యువల్ చేసుకోని యెడల మార్చి 1 నుంచి అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారు తమ పరిధిలోని సచివాలయంలో సంప్రదించి వ్యాపార లైసెన్స్ లను పొందాలని కమిషనర్ తెలిపారు.



రైస్ మిల్లులో దాడులు

- **527 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత**



ప్రజాశక్తి - వినుకొండ
నూజెండ్ల మండలం కొత్త నాగిరెడ్డిపల్లి గ్రామం రైస్ మిల్లుపై రెవెన్యూ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు చేశారు. మిల్లులో సోదాలు నిర్వహించగా.. 527 బస్తాల పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలను గుర్తించి, మిల్లు నిర్వాహకుడిపై 6ఏ కేసు నమోదు చేశారు. పీడీఎస్ బియ్యం బస్తాలే కాకుండా, ప్రభుత్వ చౌక బియ్యాన్ని మిల్లులో ఆడించి గోతాలో నింపి అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న 527 బస్తాల బియ్యాన్ని వినుకొండ సివిల్ సప్లై గోదాముకు తరలించారు. దాడుల్లో ఇన్‌ఛార్జి డీఎస్ఓ సుశీల, తహసీల్దారు జి.రమేష్ కుమార్, డీటీ బాల వెంకటేశ్వర్లు, వీఆర్వో ఆనంద్ తదితరులు ఉన్నారు.

కోడిపందాలు ఆడుతున్న నలుగురి అరెస్ట్

ప్రజాశక్తి - కొల్లిపర
కొల్లిపర మండలం కుంచవరం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న నలుగురి వ్యక్తులను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. వారి నుంచి రూ.5 వేల నగదు, ఏడు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు వివరించారు.



నార్నెపాడులో రీసర్వేను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని నార్నెపాడులో జరుగుతున్న భూముల రీ సర్వే బుధవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే బుధవారం పరిశీలించారు. తొలుత తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్షించారు. అనంతరం నార్నెపాడుకు వెళ్లి సర్వే తీరును పరిశీలించారు. రీసర్వేపై ముందస్తు సమాచారం ఇస్తున్నారా? లేదా? అని స్థానిక రైతులను అడిగారు. ఇబ్బందులేమైనా ఉన్నాయా? అని తెలుసుకున్నారు. సర్వే తీరును జెసికి తహశీల్దార్ భవానీ శంకర్, మండల సర్వేయర్ సుధాకర్ వివరించారు. రైతులందరికీ పేర్లు, ఫోన్ నంబర్లతో వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేశామని, వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తు న్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్, వీఆర్వోలు, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పరీక్షలెలా రాస్తున్నారు : డిఇఒ



ప్రజాశక్తి - నకరికల్లు : పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవడంతోపాటు వాటిని పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ సూచించారు. మండల కేంద్రమైన నకరికల్లులోని వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె బుధవారం పరిశీలించారు. పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, విద్యా జ్యోతి స్పెషల్ మెటీరియల్, మోడల్ పేపర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలపై విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఆరవ తరగతి విద్యార్థులు హిందీ సబ్జెక్టును బాగా చదువుతున్నారని, వారందరికీ ఇంగ్లీష్ రీడింగ్ రైటింగ్ స్కిల్స్‌లో మరింత శిక్షణివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. నోడల్ ఆఫీసర్ ఎస్.పూర్ణచంద్రరావు, ఎంఇఒ ప్రసాద్, హెచ్ఎం టి.నగేష్, పీడీ చింతా పుల్లయ్య పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్లుగా దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి- మాచర్ల : మండల న్యాయ సేవాధికార సంస్థ మాచర్ల పేరుతో పారా లీగల్ వాలంటీర్లుగా వ్యవహరించటానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, మాచర్ల జూనియల్ సివిల్ కోర్టు ప్రధాన జడ్జి శ్రీరాం శ్రీనివాస కల్యాణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్య ప్రజలకు, న్యాయ సేవల సంస్థల మధ్య అంతరాన్ని పూడ్చేందుకు మధ్యవర్తులుగా వ్యవహరించే వారధి వంటి వారు పారా లీగల్ వాలంటీర్లని, చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇరు పక్షాలు సులభంగా సమస్య పరిష్కరించుకోవటానికి సహాయపడతారని పేర్కొన్నారు. వాలంటీర్లుగా వారి సేవలకు ఎటువంటి ఆదాయమూ ఆశించరాదని తెలిపారు. ఎస్ఎస్‌సి పాసై, ఆరోగ్యంగా ఉండి, నిరుపేదలకు సహాయం చేసే మనస్సు కలిగియుండాలని, ఉపాధ్యాయులు, రిటైర్డు ఉద్యోగులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు అర్హులని తెలిపారు. ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తులను మండల న్యాయసేవాధికార సంస్థ మాచర్ల పేరుతో పోస్టు ద్వారా లేదా వ్యక్తిగతంగా కానీ ఇవ్వాలని కోరారు.

అంధులకు పింఛన్ల పున:పరిశీలన అగచాట్లు



ప్రజాశక్తి - చిలకలూరిపేట

అనర్హుల ఏరివేతకు పున: పరిశీలన పేరుతో ప్రభుత్వం చేపడుతున్న పింఛన్ల వడపోత ప్రక్రియ లబ్ధిదార్లకు తిప్పలు తెస్తోంది. దీర్ఘకాలికంగా మంచానికే పరిమితమై పింఛను పొందుతున్న వారి పున:పరిశీలన చేపట్టగా తాజాగా అంధుల వంతు వచ్చింది. పట్టణంలో 100 మంది అంధులు పింఛను పొందుతుండగా వీరు పున:పరిశీలనకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఏరియా ఆస్పత్రికి రావాలని ఇటీవల నోటీసులిచ్చారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 50 మందిని, సాయంత్రం 50 మందిని ధ్రువీకరణ పత్రాలు సహా వెళ్లాలని మున్సిపల్ కమిషనర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అంధులను పిలిపించడం ఏమిటనే విమర్శలు వ్యక్తం కాగా మరోవైపు బుధవారం పున:పరిశీలనకు నరసరావుపేటలోని ఆస్పత్రికి వెళ్లిన వారు గంటల తరబడి నిరీక్షించలేక అవస్థ పడ్డారు. ధ్రువపత్రాల పరిశీలనతోపాటు కంటి చూపు లోపాలపైనా నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ వివరాలను సచివాలయ సిబ్బంది ద్వారా కొద్దిరోజులకు తెలియజేస్తామని చెప్పారు. మొత్తం 130 దరఖాస్తులు పున: పరిశీలనకు రాగా ఎక్కువగా చిలకలూరిపేట వారే ఉన్నారని ఆస్పత్రి వైద్యులు సురేష్‌కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో తమ పింఛన్లను ఏమైనా ఎత్తేస్తారేమోననే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొంది.



ఇదిలా ఉండగా ఆస్పత్రి వద్ద కనీసం తాగునీటి సదుపాయం కల్పించలేదని చిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తమపట్నానికి చెందిన బాధితుడు వాపోయాడు. మరుగుదొడ్ల సదుపాయమూ లేదన్నారు. ఎనిమిదేళ్లుగా పింఛను పొందుతున్న తనను మళ్లీ పరిశీలించాలని చెబితే ఒకర్ని తోడుగా తీసుకుని నానా ఇబ్బందులు పడి ఆస్పత్రికి వచ్చామన్నారు.

కంటిలో చుక్కల మందు వేశారని, తుడుచుకోవడానికి దూది కూడా ఇవ్వలేదని పురుషోత్తమపట్నానికే చెందిన ఆదాంబి వాపోయారు. తనను ఆస్పత్రికి తీసుకురావడానికి పక్కింటావిడ కూలి పనులు మానుకుని తనకు తోడుగా వచ్చినట్లు చెప్పారు. భర్తలేని తాను పదేళ్లుగా ఈ పింఛనే ఆధారంగా బతుకుతున్నాని చెప్పారు.

ఆలిండియా రేడియోలో కె-రిడ్జ్ విద్యార్థుల మాటాపాట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



విజయవాడ ఆకాశవాణి ప్రోగ్రాంలో నరసరావుపేట మండలం జొన్నగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చిన్నారులు సుమతీ శతక పద్యాన్ని విదేశీ భాషల్లో వినిపించారు. వేగం రిథవ్ లో మైకేల్ జాక్సన్ మాదిరి పాటతో తమ ప్రతిభను ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్, ఇంగ్లీష్ జాపనీస్‌లో వినిపించారు. ఈ భాషల్లో వర్ణమాలలు, గ్రీటింగ్స్, నంబర్స్, వారాల పేర్లు, నెలల పేర్లు, గడగడా చెప్పడమే కాక, పాటలను చక్కగా పాడారు. 'అతా మ కత హిస ఆషి ఆషి' అంటూ జాపనీస్ బాడీ పార్ట్స్ గీతాన్ని ఫాస్ట్ బీట్ లో ఆలపించి, భాష నేర్చుకోవడం ఇంత సులభమా అనిపించారు. 'మగాళ్లు పచ్చి మోసగాళ్లే' అనే తెలుగు పాటకు ఆధారమైన లాషాతె మీ కాంతారె అనే ఇటాలియన్ పాటను 6వ తరగతి పిల్లలు పాడగా, 'ఐ యాం ఎ వెరీ గుడ్ గర్ల్' అనే తెలుగు పాటను ఫ్రెంచ్‌లో మూడవ తరగతి పిల్లలు పాడి ఆకట్టుకున్నారు. తెలుగు పాటలు ఫ్రెంచ్‌లో, ఫ్రెంచ్ పాటలను తెలుగులో పాడడంతో పాటు విదేశీ భాషలు, ఆయా దేశాల సంస్కృతి, సంప్రదాయాలు, వారి సాహిత్యం (రచనలు)ను కూడా తెలియజేశారు. ఇంగ్లాండ్, స్పానిష్, ఇటాలియన్, జాపనీస్ సంస్కృతులపై సంభాషణలతో 28 నిమిషాలు సాగిన కార్యక్రమంలో 68 ఐటమ్స్ సోలోగా జట్టుగా ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జి.బర్నబాస్ అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాసట స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రభుత్వ పాటశాలల్లో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించే నిమిత్తం ప్రత్యేక పరీక్షను నిర్వహించనున్నట్లు బాసట (సామాజిక సాంస్కృతిక వేదిక) అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వివరాలను విలేకర్లకు కాళిదాసుతోపాటు విద్యా కమిటీ కన్వీనర్ కల్లూరి శ్రీనివాసరావు(వాసు) వివరించారు. మండలంలోని జెడ్‌పి పాఠశాలల పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 22వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక లూథరన్ హైస్కూల్ ఆవరణలో పరీక్ష ఉంటుందని చెప్పారు. గణితం 20 మార్కులు, సైన్స్ 20 మార్కులు, సోషల్ 10 మార్కులు, ఇంగ్లీష్ 10 మార్కులు, మొత్తం 60 మార్కులకు ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నాపత్రంతో పరీక్ష ఉంటుందన్నారు. మార్కుల ఆధారంగా మొదటి ఐదుగుర్ని ఎంపిక చేస్తామన్నారు. బాసట కోశాధికారి కేత రామబ్రహ్మం మాట్లాడుతూ మొదటి ముగ్గురికి నగదు బహుమతులను బాసట గౌరవాధ్యక్షులు ఆలోకం చంద్రశేఖర్, నాలుగు, ఐదు స్థానాలు సాధించిన వారికి రావి సురేష్‌బాబు నగదు బహుమతులు అందిస్తారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు నెలకొందని, దాన్ని తొలగించేందుకు, ఆ పాఠశాలల్లోని విద్యార్థుల నైపుణ్యత, సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ సామినేని వెంకటేశ్వర్లు శ్రీను, రావి సురేష్‌బాబు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి -దాచేపల్లి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని బీసీ కాలనీలో ప్రజా సంఘాలు బుధవారం ప్రచారం చేశాయి. ప్రజల పక్షాన శాసన మండలిలో మాట్లాడే లక్ష్మణరావును గెలిపించాలని, ప్రాధమ ప్రాధాన్యత ఓటేయాలని కోరారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఆంజనేయులురాజు, సాయికుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు శాంతారావు, ఎన్.వి రాంబాబు పాల్గొన్నారు.



ఇక్కడ చెత్తకుప్పలో పడ్డ అమ్మాయే ఆస్ట్రేలియా క్రికెట్ టీం కెప్టెన్

స్త్రీ లేనిదే మానవ మనుగడ అసాధ్యం

ప్రజాశక్తి- మాచర్ల

స్త్రీ లేకుండా భూమిపై మానవ ఉనికి అసాధ్యమని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి మగపిల్లవానితో సమానంగా ఆడపిల్లని చూడాలని శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్ అయ్యపరెడ్డి హరణి అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ ఆధ్వర్యంలో 'సమానంగా ఆడపిల్లను చూద్దాం - ఆడపిల్లను గౌరవిద్దాం' అనే అంశంపై పట్టణంలో విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరణి మాట్లాడుతూ అమ్మాయిలు చాలా రంగాల్లో అబ్బాయిల కంటే ముందున్నా ఇప్పటికీ అబ్బాయిలంటేనే ప్రజలు ఇష్టపడుతున్నారని, ఈ పరిస్థితి పూర్తిగా మారాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత లిసా స్థలేకర్ గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. లిసా స్థలేకర్ మన దేశం అమ్మాయేనని, ఆడపిల్ల పుట్టిందని చెత్తకుప్పలో పడేస్తే అనాధాశ్రమానికి చేరి, దత్తత ద్వారా లైలా పేరు లిసా స్థలేకర్‌గా మారి ఆస్ట్రేలియాకు వెళ్లిందని, తన ప్రతిభతో అక్కడ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్ అయి ఆ దేశానికి ప్రపంచ కప్ అందించటమే కాకుండా, వెయ్యి పరుగులు, వంద వికెట్లు సాధించిన మొదటి మహిళా క్రికెటర్‌గా రికార్డులకెక్కిందని వివరించారు. అందువల్ల ఆడపిల్లేనని తక్కువ చూడాల్సిన అవసరం లేదని అన్నారు. భారత మూలాలున్న సునీతా విలియమ్స్ అంతరిక్షంలో వున్నారని తెలిపారు. దేశ, సమాజాభివృద్ధికి మహిళలు ఎంతో కీలకమన్నారు. ఆడపిల్లను కాపాడటం, గౌరవించటమను మొదటి అడుగు మన ఇంటి నుంచే మొదలవ్వాలని,కుటుంబ సభ్యులు, పొరుగువారు, స్నేహితులు, బంధువులు ఆడపిల్లలను గౌరవించి ప్రోత్సహించాలని చెప్పారు. ర్యాలీలో స్కూల్ డీన్ బత్తుల అనీల్ కుమార్, ఇన్‌ఛార్జి హారిక, టీచర్లు నసీమా, మానస, రాజ్యలక్ష్మీ, అపర్ణ పాల్గొన్నారు.

విధుల్లోకి తహశీల్దార్ కుటుంబరావు

ప్రజాశక్తి-దాచేపల్లి : తహశీల్దార్‌గా వై.వి.బి.కుంటుంబ రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఈయన సెలవులో ఉన్న కారణంగా ఇన్‌ఛార్జిగా పిడుగురాళ్ల తహశీల్దార్ మధుబాబు వ్యవహరించారు.

మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తహశీల్దార్లు, సెక్టార్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, డిఆర్ఓ ఖాజావలితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు జరిగే ముందు రోజు ఫిబ్రవరి 26న ఏసీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఎన్నికల సామాగ్రి స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు తీసుకొని వాటిని పూర్తిగా పరిశీలించుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 8 గంటల సమయానికి ఓటింగ్ ప్రారంభించేలా పోలింగ్ కేంద్రాల వద్ద నిర్దేశించిన విధంగా అభ్యర్థుల వివరాలు ఇతర పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. పోలింగ్ సమయం ముగిసే నాటికి పోలింగ్ కేంద్రంలో ఉన్న



పోలింగ్ సిబ్బంది శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

వారందరికీ స్లిప్పులిచ్చి ఓటింగ్‌కు అవకాశం కల్పించాలన్నారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్సులు పూర్తిస్థాయిలో సీల్డ్‌వేసి స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాలు సక్రమంగా పూర్తి చేసి ఏసీ కళాశాలలోని రిసెప్షన్ కేంద్రంలో భద్రంగా అందించాలన్నారు. సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బ్యాలెట్ బాక్సులు ఓటింగ్‌కు సిద్ధం చేసే విధానం, సీల్డ్‌వేసే విధానంపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్, వీడియో చిత్రాల ద్వారా సమగ్రంగా శిక్షణ ఇచ్చారు.


ఉండవల్లి సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ


మంగళగిరి సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకుల గొంతుక కెఎస్ లక్ష్మణరావు

గెలిపించాలని ఉండవల్లి, మంగళగిరిలో విస్తృత సమావేశాల్లో ప్రజాసంఘాల పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి

ప్రజా పోరాటాలకు అండగా నిలిచే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు పిలుపిచ్చారు. బుధవారం మంగళగిరి, ఉండవల్లిలో లక్ష్మణ రావు విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత సమావేశాలు నిర్వహిం చారు. ఉండవల్లి ప్రజాసంఘాల కార్యాలయంలో వి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశంలో వై నేతాజీ, మంగళగిరిలో సిఐటియు నాయకులు ఎస్ఎస్. చెంగయ్య అధ్యక్షతన సమావేశంలో పాశం రామారావు ప్రసంగించారు. 14 సంవత్సరాల పాటు ఎమ్మెల్సీగా పని చేసిన సుదీర్ఘ అనుభవం, అన్ని వర్గాల సమస్యలపై అవగాహన ఉన్న కె ఎస్ లక్ష్మణరావు ను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. కేఎస్ లక్ష్మణరావు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ వారికి అండదండగా నిలుస్తున్నారని అన్నారు. పిడిఎఫ్ నుండి ఎన్నికైన ఎమ్మెల్సీలు అందరూ ఆదర్శంగా నిలిచారని, ప్రజా అభిమానాన్ని పొందారని, శాసనమండ లి గౌరవం, ప్రతిష్ట పెంచారని అన్నారు. అటువంటి పిడిఎఫ్ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గం అంతా పట్టుదలగా కృషి చేయాలని నాయకులు పిలుపిచ్చారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న సమయంలో వారి సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో, గుంటూరు ఛానల్‌ను పరుచూరి దాకా పొడిగిం చాలని పలుమార్లు మాట్లాడటం జరిగిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. ఆ వాగ్దానాలు అమలు చేసే విధంగా శాసన మండలిలో మాట్లాడే గలిగే లక్ష్మణ్ రావును గెలిపించు కోవాలని కోరారు. ప్రతి ఓటరు లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని, అనూహ్య స్పందన అన్ని వర్గాల ఓటర్ల నుండి వస్తోందని తెలిపారు. ఉండవల్లి సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి ఎం భాగ్యరాజు ప్రజాసంఘాల నాయకులు జె నవీన్ ప్రకాష్ ఎస్ రామరాజు, టి బక్కిరెడ్డి, ఎస్ ఇమ్మానియేల్ రాజు షేక్ జానీ గైరబోయిన నాగేశ్వర రావు, బసవ పున్నయ్య అత్తలూరి వీర వెంకయ్య పాల్గొన్నారు.

మంగళగిరిసమావేశంలో సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, జెవి రాఘవులు, ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు వివిధ ప్రజాసఘాల నాయకులు ఎం చలపతి రావు, పి రామచంద్రరావు, టి.శ్రీరాములు, వై.కమలాకర్, జే. బ్రాహ్మణి, ఎం నాగేశ్వరావు, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎపిక్ కార్డు సమర్పించాలని, ఎపిక్ కార్డు సమర్పించలేని వారు ఓటింగ్ సమయంలో ఇతర పది ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు ఇతర ప్రైవేటు పారిశ్రామిక గృహాల ద్వారా ఉద్యోగులకు జారీ చేసిన సేవా గుర్తింపుకార్డు, ఎంపిలు/ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, సంబంధిత ఉపాధ్యాయ/గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి చెందిన ఓటర్లు ఉద్యోగంలో ఉన్న విద్యాసంస్థలు జారీ చేసిన సేవా గుర్తింపు కార్డు, యూనివర్సిటీ జారీ చేసిన డిగ్రీ/డిప్లోమా సర్టిఫికెట్ అసలు, కాంపిటెంట్ అథారిటీ జారీ చేసిన ఫిజికల్ హ్యాండిక్యాప్ సర్టిఫికెట్ అసలు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డులలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.


దీక్షల్లో కూర్చున్న కార్మికులు

ఐక్యంగా పోరాడితేనే విజయం

ప్రజాశక్తి-తాడేపల్లి : తమ సమస్యల పోరాటానికి ఐక్య పోరాటమే శరణ్యమని ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు పేర్కొన్నారు. తమకు రావల సిన బకాయిల కోసం వారు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 71వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై.రమాదేవి, టి.దుర్గా భవానీ, ఈ సారమ్మ, ఎం. శివకుమారి, ఎస్ కే ఇమాంబి కూర్చు న్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో, మరింత పోరాట పటిమతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వై యహెూశోవ, బి అంకయ్య, ఎం.ఆశీర్వాదం, ఎస్.కె కాసిం, బి సూర్యప్రకాష్, ఎస్కే ఆరిఫ్, కే హగ్గయ్య, ఎన్ సుబ్బారావు, వై సులోచన, కే జి కే మూర్తి, లక్ష్మీ, డి.రమణ, ఎం సామ్రాజ్యం, బుజ్జి పాల్గొన్నారు.

ఆంధ్రలో ఆర్థిక సంక్షోభంపై 16న చర్చాగోష్టి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడం ఎలా అనే అంశంపై ప్రముఖ ఆర్థిక నిపుణులు డాక్టర్ పి.వి. రమేష్ తో ముఖాముఖి కార్యక్రమాన్ని గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో నిర్వహిస్తున్నట్లుగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రుణభారం గణనీయంగా పెరగడం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడటం, గడచిన తొమ్మిది నెలల వ్యవధిలో దాదాపు లక్ష కోట్లు అప్పు చేసిన తరుణంలో రాష్ట్ర బడ్జెట్ లో మూలధన వ్యయం తగ్గుతున్న పరిస్థితులపై ఆర్థిక రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి, పలు దేశాలలో సలహాదారుడిగా కషిచేసిన డాక్టర్ పి.వి. రమేష్ అనుభవాలను పంచుకోవడానికి ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులతో ఆయన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్య సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన వై. విష్ణు కార్తీక్ (99.45), ఆర్.శ్రీకాంత్ (98.38), కె విష్ణువర్ధన్ (96.78), ఎస్. ప్రేమ్ కుమార్ (96.33), ఏస్.డీ.అర్షాద్ (96.29), బాషా (96.13), ఉమేష్ నారాయణ్ (95.92), వీ. కౌశిక్ (93.47), గౌతం రెడ్డి (93.28), నాగ జస్వంత్ (91.18), అవినాష్ (91.08), ఉమేష్ చౌదరి(90.50), రిక్యిత్ (90.03) పర్సంటైల్‌తో ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జె.మోహన్‌రావు, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థుల్ని అభినందిస్తున్న లావు రత్తయ్య, అధ్యాపకులు

గుంటూరులో రైల్వే జిఎం తనిఖీలు

మౌలిక సదుపాయాలపై పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు-సికింద్రాబాద్ సెక్షన్‌లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్ లోని ప్రయాణీకుల సౌకర్యాలు, సర్క్యులేటింగ్ ఏరియా, పాదాచారుల వంతెన మొదలైన వాటిని తనిఖీ చేశారు. క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్‌ల సిబ్బందికి సరఫరా చేస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. జనరల్ మేనేజర్ రన్నింగ్ రూమ్‌లలో విశ్రాంతి సమయంలో వారికి కల్పించే సౌకర్యాల గురించి లోకో పైలట్లు గార్డులతో సంభాషించారు. ఉమెన్ రన్నింగ్ రూమ్‌ను కూడా ఆయన తనిఖీ చేసి, సరఫరాచేయబడు తున్న ఆహార నాణ్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు భద్రతా అంశాలను తనిఖీ చేశారు. నల్లపాడు రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసి, ప్రయాణీకుల సదుపాయాలపై సమీక్షించారు. ఆయన క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్‌లను తనిఖీ చేసి, సిబ్బందికి సరఫరా చేసే ఆహారం పరిశుభ్రతను తనిఖీ చేశారు. జనరల్ మేనేజర్ రన్నింగ్ రూమ్‌లలో విశ్రాంతి తీసుకునే సమయంలో వారికి అందించే సౌకర్యాల గురించి లోకో పైలట్లు మరియు గార్డులతో సంభాషించారు. ఫిర్యాదు రిజిస్టర్ మరియు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఆయన పరిశీలించారు. నల్లపాడు - పిడుగురాళ్ల సెక్షన్ మధ్య రియర్ విండో తనిఖీని నిర్వహించారు. కృష్ణా నదిపై ఉన్న ప్రధాన వంతెన తనిఖీ చేస్తూ దానికి సంబందించిన నిర్వహణ రికార్డులను పరిశీలించి , షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహణ నిర్వహించాలని అధికారులకు సూచించారు. విష్ణుపురం రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. తరువాత వరసుగా ఉన్న స్టేషన్లను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో ప్రజా ప్రతినిధులు జనరల్ మేనేజర్‌ను కలిసి తమ ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం. రామకృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.


గుంటూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే జి.ఎం.అరుణ్ కుమార్ జైన్ తనిఖీలు





ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నాగులవరం, కారంపూడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల సహకారంతో బుధవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక రామప్ప దేవాలయంలో జరిగిన వైద్య శిబిరంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఆయుర్వేద మందులు వాడటం వల్ల పలు రుగ్మతలకు తక్కువ కాల వ్యవధిలోనే మంచి ఫలితం లభిస్తుందన్నారు. నాగులవరం, కారంపూడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్లు సుధాకర్, ఉదయలక్ష్మి మాట్లాడుతూ.. ఆయుష్ శాఖ మూడో జోన్ ప్రాంతీయ ఉప సంచాలకులు, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజ ఆదేశానుసారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయుర్వేద వైద్యం, ప్రజలు అనుసరించవలసిన దినచర్య వంటి అంశాలపై వివరించారు. సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బవనాసి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం, బచ్చు రాజ్‌కుమార్, ఆర్ఎస్ చుండూరు సత్యనారాయణ, దేవాలయ నిర్వాహకులు కంభంపాటి ఎలమంద, కండె శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్‌లో ఆహారం పరిశీలన

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని అన్న క్యాంటీన్లో ఆహార పదార్థాల నాణ్యతను మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ వేణుబాబు బుధవారం పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చే వారి వద్ద నుంచి ఆహార నాణ్యత, రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అతి తక్కువ ధరకు ప్రభుత్వం నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం పేదలకు అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశన్ని వినియోగించుకోవాలని కోరారు.

'గుంటుపల్లి' కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - దాచేపల్లి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుంటుపల్లి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారావు బుధవారం పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం నాగేశ్వరరావు మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి, గతంలో వారి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



రైతులకూ ప్రత్యేక గుర్తింపు కార్డు

రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికే ప్రభుత్వ పథకాలు ● గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



ప్రజాశక్తి-చిలకలూరిపేట

రైతులందరూ తప్పకుండా పార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేయించు కోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఐ.మురళి, మండల వ్యవసాయశాఖ అధికారి టి. శ్రీలత తెలిపారు. మండల పరిధిలోని గోవిందపురం, కమ్మవారిపాలెంల్లో బుధవారం జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఐడీ వచ్చిన రైతులకే 2025-26 నుంచి రాయితీపై ఎరువులు, విత్తనాలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం పల్నాడు డీడీఏ శివకుమార్, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు

నాదెండ్ల : మండలంలోని తూబాడు, చిరుమామిళ్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ.. రైతులందరూ తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తి ఆధునీకరణ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో అందిస్తోందని చెప్పారు. సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఈ విశిష్ట సంఖ్య కోసం రైతు సేవా కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్డులుంటేనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి రాయితీ, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట రుణాలు, వివిధ అనుబంధ రంగాల శాఖల సేవలు అందుతాయని తెలిపారు. అనంతరం శనగ, మొక్కజొన్న పంటలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జీవన్ నాయక్, ఉద్యాన సహాయకులు కృష్ణ సౌజన్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల : మండలంలోని మాదల, ఇరుకుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఎం.అరుణ మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. డీఆర్‌సీ శాస్త్రవేత్త నగేష్, వ్యవసాయ అధికారి ప్రవీణ్ పలు అంశాలపై అవగాహన కల్పించారు.

నకరికల్లు : రబీ పంట సాగు చేస్తున్న రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు తెలిపారు. మండలంలోని దేచవరం, చల్లగుండ్ల, అడ్డ రోడ్డు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్టర్ ఐడీ నెంబరు ప్రతి ఒక్క రైతుకూ జారీ చేస్తున్నట్లు తెలపిఆరు. రైతులందరూ తమ ఆధార్ కార్డుతో పాటు పట్టాదార్ పాస్ బుక్ నకలు ఆధార్‌కు లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకురావాలని కోరారు.

యడ్లపాడు : మండలంలోని జాలాది, జగ్గాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎం.శివకుమారి, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ, యడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సరిత పాల్గొని రైతులకు పలు సూచనలు అందజేశారు.





రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సురక్షిత ప్రయాణం.. మన బాధ్యత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

రోడ్డు భద్రత కాదు.. బాధ్యత అని.. ప్రతి ఒక్కరూ రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.సంజీవ్ కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణ సమీపంలో చిలకలూరిపేట రోడ్డులో గల కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత-ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సింగిల్ లైన్, డబుల్ లైన్, హైవే రకరకాల రోడ్ల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వేగంగా వెళ్లడం గొప్పగా భావిస్తారని.. కొన్ని సందర్భాలలో అదే వేగం ప్రాణం తీస్తుందని చెప్పారు. కొద్దిపాటి భద్రత నియమాలు పాటిస్తే.. ప్రయాణం క్షేమంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ దశలో నిర్వహించే అవగాహన సదస్సుల వల్ల ఒక ప్రాణం రక్షించగలిగినా రోడ్డు భద్రతా మాసోత్సవాల లక్ష్యం నెరవేరినట్లేనని తెలిపారు. విద్యార్థులు భయం, ఆత్మన్యూనత భావం వదిలి తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని, ప్రతి విద్యార్థి గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ నాతాని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రాధాన్యతను గురించి విద్యార్థులు తెలుసుకుని తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. పల్నాడు జిల్లా సీనియర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శివ నాగేశ్వరావు విద్యార్థులతో రహదారి భద్రతా నియమావళిని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం ఆర్ కె. సతీష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం ఎప్పుడు?'

ప్రజాశక్తి - అమరావతి



అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పైసా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని.. తమ అసోసియేషన్ సూచనలను పరిగణ.లోకి తీసుకుంటే మార్గం సుగమం అవుతుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న అసోసియేషన్ రాష్ట్ర సమితి విస్తృత స్థాయి సమావేశం అమరావతిలోని జేబీ గార్డెన్స్‌లో బుధవారం ప్రారంభమయ్యాయి. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ చేసిన ఆర్థిక మోసానికి సుమారు 600 మందికిపైగా బాధితులు ఆత్మహత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో ఏదో మూల అగ్రిగోల్డ్ బాధితుల మరణాలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. 2024లో జరిగిన ఎన్నికల సందర్భంగా టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అడుగు ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకునేందుకు సత్వర చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



'ఎమ్మెల్యే చొరవతో రహదారికి మోక్షం'


ప్రజాశక్తి-పెదకూరపాడు

గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన మండలంలోని లగడపాడు సత్రం సెంటర్ నుంచి కన్నెగండ్ల వెళ్లే రహదారి.. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రత్యేక చొరవతో కొత్త రూపం సంతరించుకుంటోందని టీడీపీ మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు. రూ.12 లక్షలు కేటాయించడంతో సీసీ రహదారి నిర్మాణాన్ని బుధవారం పీఆర్ఏఈ రమేష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో కీలకమైన మార్గాన్ని గత వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. లగడపాడు గ్రామానికి మణిహారంలా ఈ రోడ్డు రూపుదిద్దుకుందన్నారు. సీసీ రహదారికి నీటి క్యూరింగ్ పనులు జరుగుతున్నాయని, నెలాఖరుకు వాహన చోదకులు, గ్రామస్తులు హాయిగా రాకపోకలు సాగించవచ్చునన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

ప్రజాశక్తి -దాచేపల్లి

పట్టణంలోని ఇరికేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుమారు 20 కుటుంబాల వారు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారిలో ఈదా శ్రీనివాసరెడ్డి, గురవారెడ్డి, రామకృష్ణారెడ్డి, తుమ్మూరి గోవిందరెడ్డి, నందికొండ కోటిరెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ విధానాలకు ఆకర్షితులై, వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ బద్రి తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీలో యోగా జాతీయసదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

రోజురోజుకూ వేడెక్కిపోతున్న మానవ మనతాపాన్ని తగ్గించడంలో సంగీతం,యోగ ఎంతగానో ఉప'యోగ'పడతాయని ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు. ఎ.ఎన్.యు. ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్సెస్‌లోని యోగవిభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా శిక్షకులను ఆయన నవ జీవన బృందావన నిర్మాతలుగా అభివర్ణించారు. యోగాతో మానవ జీవనశైలి మార్చుకుంటేనే అదే సంపూర్ణ ఆరోగ్యం లభ్యమవుతుందని ఆయన తెలిపారు. "ఓం"కార సాధన యోగా భ్యాసం లో భాగమేననీ సంగీతాన్ని అభ్యసించేవారు కూడా తమ సాధనను 'ఓంకారం' తో శ్రీకారం చుడతారని ఆయన గుర్తుచేశారు. ఆరోగ్యకర జీవన విధానానికి ఉఛ్వాస,నిశ్వాసల వంటి సంగీతం, యోగసాధనల అభ్యాసాన్ని పెంచుకుంటూ వెళ్ళడమే పరమపథ సోపానమని పిలుపునిచ్చారు. ఈ రెండు విద్యలకు సంబంధించిన శిక్షణా కేంద్రాలను పెంచాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం తాజాగా చేపట్టిన 'నవీన విద్యావిధానం'లో యోగ, సంగీత విద్యకు సముచిత స్థానం ఉందని ఆయన అన్నారు. వర్సిటీలో యోగా కేంద్రానికి అవసరమైన అధునాతన మౌళిక సదుపాయాలను కూడా కల్పించనున్నామని తెలియజేశారు. సదస్సులో గౌరవ అతిథులుగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ బి కష్ణవేణి, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి,తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సూర్య నారా యణ, కళాశాల ప్రచార్యులు ఆచార్య పి.జాన్సన్ పాల్గొన్నారు. జాతీయ సదస్సులో ముఖ్యవక్తలుగా తొలిరోజు ఫ్లోరిడాలోని వేదిక్ వెల్‌నెస్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ కే సత్య మూర్తి,ఎ ఎన్ యు ఆర్కిటెక్చర్ కళాశాలకు చెందిన ఆచార్య కె.వి.నిరూపమ, విజ్ఞాన్ యూనివర్సిటీలోని యోగ శిక్షకులు జి.రాఘవేంద్రరావు యోగాసనాలను ప్రత్యక్షంగా చూపుతూ వివరించారు. కార్యశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినులు యోగాసనాల సమ్మిళితంతో చేసిన నాట్యం ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.



జ్యోతి ప్రజల్వన చేస్తున్నగంగాధరరావు, అతిథులు,



నాట్యం ద్వారా యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు




డైరీ ఆవిష్కరిస్తున్న డిఆర్‌ఒ, అసోసియేషన్ నాయకులు

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 డైరీని గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.కె. ఖాజావలి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మైనార్టీ ఉద్యోగుల సంక్షేమానికి సంఘం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్‌జానీబాషా, గౌరవ సలహాదారు మహ్మద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాషా, జప్రుల్లా, నాయకులు షేక్.ఆయూబ్, ఎస్.కె.షాబుద్దీన్, రెహమాన్, తాబుద్దీన్, గఫార్ పాల్గొన్నారు.



కృష్ణానదిపై నృసింహుని తెప్పోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లి కరకట్ట వద్ద కృష్ణానదిపై మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పరిష్కరించుకొని బుధవారం మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. తొలుత ఉదయం శ్రీ స్వామి వారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి ప్రత్యేక వాహనంపై స్వామివారు మేళ తాళాలతో గ్రామోత్సవంగా సీతానగరం శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానానికి చేరుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభ చార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షకులు వైఖానస ఆగమానుసారంగా స్వామివార్లకు విశేష అభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. అనంతరం సాయంత్రం దేవస్థానం వద్ద నుంచి స్వామివారు ఊరేగింపుగా ఉండవల్లి కరకట్ట వద్ద కష్ణానది వరకు చేరుకున్నారు. అనంతరం పంటు (బోటు)పై స్వామివార్లను అధిష్టింపజేసి శోభాయమానంగా అలంకరించారు. ఉండవల్లి కరకట్ట వైపు నుండి ప్రారంభమైన స్వామి వార్ల తెప్పోత్సవం, విజయవాడ దుర్గా ఘాట్ వరకు వెళ్లి, తిరిగి కరకట్టకు చేరుకోంది. అనంతరం స్వామివార్లను ప్రత్యేక వాహనంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి చేరుకున్నారు. దేవస్థానం ఏసీ అండ్ ఈవో అన్నపు రెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

కెఎల్‌యు అధ్యాపకుడికి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో దూరవిద్యా కేంద్రం, ఆన్ లైన్ విద్యా విభాగంలో ఇన్‌స్ట్రక్షనల్ డిజైనర్‌గా పని చేస్తున్న వి.ఎస్.మూర్తి వలివేటికి గ్లోబల్ ఎమ్మినెన్స్ అవార్డును ఇంటర్నేషనల్ మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఎంఆర్‌ఎఫ్) అనే సంస్థ ఈ అవార్డును వి.ఎస్. మూర్తి వలివేటికి ప్రదానం చేసినట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్సిటీలో ఇన్‌స్ట్రక్షనల్ డిజైన్ రంగంలో వి.ఎస్.మూర్తి వలివేటి అందించిన సేవలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యను సాంకేతికతతో సమ్మిళితంగా రూపకల్పన చేయడంలో, స్వయంగా నేర్చుకునే పాఠ్య సామగ్రిని అభివృద్ధి చేయడంలో, డిజిటల్ లెర్నింగ్ మాధ్యమాలను సమర్థవంతంగా ఉపయోగించడంలో వలివేటి విశేషమైన కృషిని గుర్తించి ఈ అవార్డు లభించిదని చెప్పారు. ఈ అవార్డును ఇటీవల విజయవాడలో జరిగిన అంతర్జాతీయ విద్యాదినోత్సవం (2025) సందర్భంగా ఐఎంఆర్‌ఎఫ్, ఇనిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ వారు అందజేయగా బుధవారం వర్సిటీ ప్రాంగణంలో అవార్డు గ్రహీత వలివేటిని వర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్, దూరవిద్యా కేంద్రం, ఆన్‌లైన్ విద్య విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.నరేష్ అభినందించారు.



వలివేటిని అభినందిస్తున్న అతిథులు

కెఎల్‌యులో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : ఎన్‌సిసి 10 ఆంధ్రా బెటాలియన్ అధ్వర్యంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పిసిఒడి (పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) వంటి అంశాలపైన అవగాహనా సదస్సు నిర్వహించారు. నివారించుకోవచ్చునని ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నయనాకొల్లి అన్నారు. మంగళవారం రాత్రి వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలో 10 ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ అద్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు, మహిళా అద్యాపకులకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము కాన్సర్, పిసిఒడి (పాలిసిస్టిక్ ఓవేరి యన్ డిసీజ్) పైన అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను ప్రభావితం చేసే ఒత్తిడితో కూడిన ఆరోగ్య సమస్యలపై విలువైన సూచనలను అందించారు. డాక్టర్ కొల్లి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడానికి పాప్‌స్మెర్స్, మామోగ్రామ్‌ల వంటి సాధారణ స్క్రీనింగ్‌ల ప్రాముఖ్యత, మహిళల్లో సాధారణంగా కనిపించే పిసిఒడిపైనా వివరించారు. లక్షణాలు, కారణాలు, జీవన శైలి మార్పులను ప్రభావవంతంగా నిర్వహించడంలో సహాయ పడుతుందన్నారు. అనంతరం సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్‌చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బా రావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్‌ఎస్.ప్రసాద్, ఎన్‌సిసి లెఫ్టినెంట్ పావని పాల్గొన్నారు.

16వ తేదీన మంగళగిరిలో పవర్ లిఫ్టింగ్ పోటీలు



మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి మంగళగిరి

గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ (మెన్, వుమెన్) ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు కొమ్మా కుల విజయభాస్కర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందాని తెలిపారు. బుధవారం మంగళగిరి జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుమ్మడి పుల్లేశ్వరరావు మెమోరియల్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని వైష్ణవి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలను మాస్టర్ జిమ్ మంగళగిరి గుమ్మడి పుల్లే శ్వరరావు కుమారుడు గుమ్మడి వెంకటేశ్వరరావు నిర్వహిస్తారని తెలిపారు. గుమ్మడి పుల్లేశ్వరరావు 40 సంవత్సరాలుగా గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు తమ సేవలు అందించి గుంటూరు జిల్లాలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పలువురు క్రీడాకారులను ప్రోత్సహించారని పేర్కొన్నారు. రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, పోటీదారులకు 16వ తేదీ ఉదయం 7:00గంటలకు బాడీ వెయిట్ తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వయసు ధ్రువీకరణ పత్రములు తీసుకొని రావాలని కోరారు. విలే కరుల సమావేశంలో గుంటూరు జిల్లా అసోసియేషన్ కోశా ధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పాతకోటి భాస్కరరావు పాల్గొన్నారు.



బాల్య వివాహాల వ్యతిరేక ప్రచారంలో కళాకారులు

బాల్య వివాహాలు అనర్థదాయకం

ప్రజాశక్తి - తుళ్లూరు

బాల్య వివాహాలు అనర్థదాయకమని వక్తలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుళ్లూరు,రాయపూడి జెడ్పి హైస్కూల్‌లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్, ఫిరంగి పురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్యవివాహ వ్యతిరేక ప్రచారోద్యమం, వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. కార్య క్రమంలో తుళ్లూరు, మందడం ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వై.శ్రీలత, కె శీతారావమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించ వద్దని కోరారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బాల్య వివాహాల వలన ఆరోగ్య, ఆర్థిక, సామాజిక, శారీరక, మానసిక సమస్యలు వస్తాయని చెప్పారు. బాలల విద్య, భద్రత కోసం కృషి చేయాలన్నారు. బాల్య వివా హాలపట్ల అవగాహనకు వీధినాటకాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి.వెంకట్, సిబ్బంది జయ రాజు, అంగన్వాడి వర్కర్స్, డ్వాక్రా మహిళలు, వీధినాటక కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకులు

ఎపి రాష్ట్ర రైతుల రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ సంయుక్తంగా తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ భూమి యజమానుల రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టినట్లు మండల సహాయ వ్యవసాయ అధికారిణి ఎన్ ఉషారాణి తెలిపారు. బుధవారం తన కార్యాలయంనుంచి ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. ప్రతి భూమి కలిగిన రైతుకు 11 అంకెలు గల రైతు గుర్తింపు నంబరు (యూనీక్ ఫార్మర్ ఐడి) ఇవ్వటం జరుగుతుందన్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రాయితీ పథకాలు, పంట రుణాలు, పంటల భీమా, పంట కొనుగోలు ఇకపై ఈ నెంబర్ ద్వారా మాత్రమే సమర్థ వంతంగా అమలు చేయ బడుతాయన్నారు. ఆధార్ నెంబరు, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమౌ తుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు రైతు సేవ కేంద్రాలను సంప్ర దించాలన్నారు. రైతులు రిజిస్ట్రేషన్ ఎన్రోల్మెంట్ చేసుకోవాలని కోరారు

శనగ పొలాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి, పెదనందిపాడు:

మండలంలోని అబ్బినేని గుంట పాలెం గ్రామంలో శనగ పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి పరిశీలించారు. గ్రామంలోని రైతు మాకినేని శ్రీకాంత్ శనగ పంట చిరు సంచులు పంటను పరిశీలించారు. దేశీ రకాలు, కాబూల్ రకం శనగ పంట పొలాలను పరిశీలించారు. శనగ పంట పూత మరియు పిందె దశలలో పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలని సూచించారు. కాయ తొలుచు పురుగు మరియు కుంకుమ తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్స్‌లో ల్యాబ్ ఆన్‌వీల్స్ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజి కళాశాల భౌతికశాస్త్రం, ఎలక్ట్రానిక్స్ డిగ్రీ విద్యార్థులు గుంటూరు పట్టణంలో పుల్లయ్య మున్సిపల్ హైస్కూల్, పట్టాభిపురం మునిసిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు సంబంధించి 'ల్యాబ్ ఆన్ వీల్స్' కార్యక్రమం నిర్వహించారు. మానవ జీవితంలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఏవిధంగా ఉపయోగకరంగా ఉంటాయి, భౌతిక శాస్త్రం విలువలు, ఉపయోగాల గురించి పిపిటిల ద్వారా వివరించారు. అలాగే సోలార్ సిస్టం గురించి, రాకెట్స్ ప్రయోగం గురించి, అంతరిక్షంలో గ్రహాల గురుంచి, నవ గ్రహాల పనితీరు అదే విధంగా ఎలక్ట్రానిక్స్ పరికరాలు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను సెక్రటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపల్ డాక్టర్ యస్.అనితా దేవి, వైస్ ప్రిన్సిపల్ ఏ.మురళీదర్, అధ్యాపకులు అభినందించారు.


నమూనాల గురించి వివరిస్తున్న టిజెపిఎస్ విద్యార్థులు

చందూస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

నిరంతరం బోధనలో తలమునకలయ్యే అధ్యాపకులకు ఆటలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని నాగార్జునా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కళాశాల అధ్యాపకుల కోసం జెకెసి కాలేజి ఆధ్వర్యంలో నిర్వహించే చందూస్ క్రికెట్ టోర్నమెంట్ కళాశాల మైదానంలో బుధవారం రాయపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెకెసి కాలేజి వ్యవస్థాపకుడు మాస్టర్ చంద్రమౌళి ఆయన మనువడు మాస్టర్ చంద్రమౌళి పేరుతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జాగర్లమూడి చంద్రమౌళి, జాగర్లమూడి నరేంద్రనాద్ మాస్టర్ చంద్రమౌళి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జెకెసి కాలేజి ప్రిన్సిపాల్ పరుచూరి గోపిచంద్, కళాశాల కార్యదర్శి జాగర్లమూడి మురళిమోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సాంబశివరావు, శరణను రామకృష్ణ ప్రసాద్, జెసి న్యాయకళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.


క్రికెట్ ఆడుతున్న అధ్యాపకులు

మలినేనిలో జాతీయ స్థాయి టెక్నో, కల్చరల్ ఫెస్ట్

మార్చి 7,8 నిర్వహించనున్న 'మా సంస్కృతి-2025' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 7, 8 తేదీల్లో నిర్వహించనున్న సంస్కృతి-2025 జాతీయస్థాయి టెక్నో, కల్చరల్ ఫెస్ట్ పోస్టర్‌ను కళాశాలలో స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.రామాంజనేయులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రమాణాలతో సాంకేతిక విద్య అందిస్తూ మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సంస్థ మలినేని అని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థులకి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళా విద్యార్థుల అభ్యున్నతికి ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెడుతుంది వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్ళాలి అని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే టెక్నో కల్చరల్ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థినులను అకడమిక్స్ వరకే పరిమితం చేయకుండా, నాయకత్వపు లక్షణాలు పెంపొందించటానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన సంస్కృతి 2024 కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి దాదాపు 5 వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, కార్యక్రమం కన్వీనర్ ప్రొఫెసర్ హరికృష్ణ, డీన్స్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, మలినేని పెరుమాళ్ళు, విద్యార్థులు

విద్యుత్ వినియోగ నిర్వహణపై

ఎఐ ద్వారా పరిశోధనలు జరపాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు ఆటోమేషన్ అండ్ ఎఐ ద్వారా విద్యుత్ వినియోగ నిర్వహణపై శాస్త్రీయ పరిశోధనలు జరపాలని సౌత్ కొరియా కెఎన్‌యు నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిపెద్ది రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 'ఎనర్జీ డిసాగ్రిగేషన్ -సొల్యూషన్ మెథడ్స్ అండ్ అప్లికేషన్స్' అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీని, గ్రీన్ ఎనర్జీ సాధనే లక్ష్యంగా వివిధ దేశాల్లో జరుపబడుతున్న పరిశోధనలు, నూతన ఆవిష్కరణల గూరించి ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ కె.స్వర్ణశ్రీ, డాక్టర్ కె.రాధారాణి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ రామ్మోహన్

ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో 2025 ఫిబ్రవరి 6వ తేదీతో ఇసుక త్రవ్వకాలకు అనుమతులు ముగిసిన గుండెమెడ, మున్నంగి, బొమ్మువాని పాలెం 14, 15 ఇసుక రీచ్‌లలో నిల్వఉన్న 39,529 మెట్రిక్ టన్నుల ఇసుకను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ప్రజలకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుండెమెడ 2 ఓపెన్ ఇసుకరీచ్, బొమ్మువానిపాలెంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు వచ్చిన వెంటనే గతంలో నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం బిడ్డింగ్ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేయాలన్నారు. గ్రామం పరిధిలో నోటిఫై చేసిన ఇసుక రీచ్‌లో నుండి వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఎద్దుల బండ్లు పై ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి వెంకటసాయి, జిల్లా ఉప రవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి , జిల్లా భూగర్భజలవనరుల శాఖ డీడీ వందనం, తహశీల్దార్లు సిద్ధార్ధ, డి.సీతారామయ్య, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, రిజర్వ్ కన్జర్వేటివ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

సిఎంఎ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్‌కు 1వ ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 11న ప్రకటించిన సిఎంఎ ఫలితాలలో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు అఖిలభారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారని మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థల్లో ర్యాంకర్లను అభినందించారు. ఆ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ సిఎంఎ ఫైనల్‌లో మొదటి 10 ర్యాంకులలో ఆలిండియా 1, 2, 3 ర్యాంకులతోపాటు, 50 ర్యాంకులలోపు ర్యాంకులు సాధించిన వారు 14 మంది ఉన్నారని తెలియజేశారు. సిఎంఎ ఇంటర్‌లో మొదటి 50 ర్యాంకులలో ఆలిండియా 4వ ర్యాంకు, 10వ ర్యాంకుతోపాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 16 మంది ఉన్నారని మోహన్ తెలిపారు. సిఎంఎ ఫైనల్, సిఎంఎ ఇంటర్ ఫలితాలలో ఆలిండియా మొదటి 10 ర్యాంకులలో 5 ర్యాంకులు, మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. సిఎంఎ ఫైనల్, సిఎంఎ ఇంటర్ ఫలితాలలో ఆలిండియా మొదటి 50 ర్యాంకులలో 30 ర్యాంకులు మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు సాధించారన్నారు.



రెండో ర్యాంకర్ వాగ్దేవ ను అభినందిస్తున్న మట్టుపల్లి మోహన్

సిఎంఎ ఫైనల్, ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో

శ్రీమేధ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-గుంటూరు

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 11న ప్రకటించిన సిఎంఎ ఫైనల్ అండ్ ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు రెండు ఆలిండియా టాప్ ర్యాంకులతోపాటు అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సి.ఎ, సిఎంఎ కోర్సులలో 450 మార్కులకుపైగా ఆలిండియా ర్యాంకులు సాధించామన్నారు. సిఎంఎ ఫైనల్ విభాగంలో షేక్.మొహమ్మద్ ఆలీ 800 మార్కులకుగాను 553 మార్కులతో ఆలిండియా 18వ ర్యాంకు సాధించారని తెలియజేశారు. సిఎంఎ ఇంటర్ విభాగంలో కె.యోగితారెడ్డి 800 మార్కులకుగాను 561 మార్కులతో ఆలిండియా 27వ ర్యాంకు సాధించారని తెలియజేశారు. వీరితోపాటు జి.రామ్‌చరణ్‌తేజ 442 మార్కులు, డి.వెంకటరామిరెడ్డి 437 మార్కులు, ఎం.మోక్షిత 431 మార్కులు, జి.స్వాతి 430 వంటి టాప్ మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ నుండి సి.ఎ, సిఎంఎ కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో క్రమశిక్షణతో కూడిన కోచింగ్ అందించటం ద్వారా తమ విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకులు సాధించారన్నారు. ఈ ఘనత సాధించటానికి అధ్యాపక, అధ్యాపకేతర బృందం సహకారం ఎంతగానో ఉందన్నారు. సిఎంఎ ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులకు ఐసిఎంఎ సంస్థ నెలకు రూ.25వేలు ఇంటర్న్‌షిప్ ఫీజుతో మంచి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు.టాపర్లను, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శ్రీమేధ చైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అన్నా నందకిషోర్

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ రాయితీ లేనందున 2024-25 రెండో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, నీటి, ఖాళీ స్థల పన్నులు చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలు తమ ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి చార్జీలను సకాలంలో చెల్లించాలని, తద్వారా నగరంలో అభివద్ధి పనులు వేగంగా జరిగేందుకు వీలు కలుగు తుందన్నారు. ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ లేనందున బకాయిదార్లు మార్చి వరకు వేచి ఉండకుండా చెల్లించాలని కోరారు. ఏప్రిల్ 1 నుండి పన్నుపై వడ్డీ జమ అవుతుందన్నారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించడానికి ఫిబ్రవరి నెలాఖరు చివరి తేదీ కనుక సదరు ఫీజులు కూడా సకాలంలో చెల్లించాలన్నారు. పన్నులను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140 సచివాలయంలోని క్యాష్ కౌంటర్లలో చెల్లించవచ్చున్నారు.



అధ్యాపకులు, డైరక్టర్లతో ర్యాంకులు సాధించిన విద్యార్థులు

ఐఐటి- జేఈఈ మెయిన్స్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి: ఐఐటి జేఈఈ మెయిన్స్ -2025 మొదటి విడత పరీక్షలలో గుంటూరు బృందావన్ గార్డెన్స్ ఎస్.ఆర్ కాలేజీ విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. ఫలితాలు విడుదల అయిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వల్లేల నాగ సిద్ధార్థ భౌతిక శాస్త్రంలో 100 పర్సంటైల్‌తో పాటు మొత్తం మీద 99.97 పర్సంటేల్ సాధించారని అన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్లు గోవర్ధన్ రెడ్డి , వెంకటరమణ మాట్లాడుతూ గుంటూరులో ఎస్. ఆర్ విద్యాసంస్థలు స్థాపించిన అతి తక్కువ సమ యంలో మంచి ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రులు విద్యార్థులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిల బెట్టుకున్నామని అన్నారు. కేవలం గుంటూరు బ్రాంచ్ నుంచి ఐదుగురు విద్యార్థులు 99 పైన పర్సం టైల్ సాధించారని చెప్పారు. 98 పర్సంటైల్ పైన పదిమంది, 95 పర్సంటైల్ పైన 50 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. తాడిపత్రి తేజస్ ఉద్భవరెడ్డి 99.83, దేవగిరి కార్తీక్ సత్య సాయి కుమార్ రెడ్డి 99.37, కోలిశెట్టి సాయి భవాని సందీప్ 99.36 కటకం నిఖిల్ 99.24, బోరుగడ్డ రాజీవ్ చరీఫ్ 99.14 పర్సంటైల్ సాధించారని అన్నారు. కోర్ డీన్ అరవింద్ మరియు జోనల్ మేనేజర్ పూర్ణచంద్రరావు తదితరులు మాట్లాడారు. ఎస్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి లు విద్యార్థులు,అధ్యాపకులకు అభినందించారు. డీన్ లు అప్పిరెడ్డి, అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొన్నారు.